Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 301 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 16 - 7 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఆర్థికాభివృద్ధి కేంద్రంగా అమరావతి

### - అమరావతి 2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష





**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి నివసించేలా రాజధాని అమరావతి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచే ప్రపంచ స్థాయి నగరంగా . అమరావతి-2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ రూపకల్పన పనుల పురోగతిపై అధికారులు, సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, అమలు ప్రణాళిక, దశలవారీ కార్యాచరణను ముఖ్యమంత్రికి వివరించారు. ఏరియా ప్లాన్, మౌలిక వసతుల ప్రణాళిక, పెట్టుబడి నమూనా వంటి అంశాలను ప్రాజెక్టులో భాగం చేస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగాలు కల్పించేలా అమరావతి ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం సూచించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లతో అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నామని... ఎల్‌నినోతో సమస్య తలెత్తినా... పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణా నదికి తీసుకురావడంతో రాజధాని ప్రాంతం జల వనరులతో కళకళలాడుతోందని చెప్పారు. అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసేలా క్రియేటివ్ సిటీ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. గ్లోబల్ బెంచ్ మార్కింగ్ చేరుకోవడం, అత్యధిక తలసరి ఆదాయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానంతో పర్యావరణ అనుకూల విధానాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు సురేశ్ కుమార్, పీయూష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తాజుద్దీన్ బాబా 104వ ఊర్సు మహోత్సవంలో పాల్గొన్న అల్తాఫ్ అలీ రజా బాబా

**విజయవాడ, (రాజధాని వార్తలు):** నాగ్‌పూర్ నగరంలోని సుప్రసిద్ధ సూఫీ మహాత్ములు హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా వారి 104వ ఊర్సు మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సందర్భంగా, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షా బుఖారి మహాత్ముల ఆస్తానా పీఠాధిపతి సూఫీ మొహమ్మద్ అల్తాఫ్ అలీ రజా బాబా పాల్గొని బాబా వారి దర్గా వద్ద చాదర్, గంధం, పూలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్తాఫ్ అలీ రజా బాబా మాట్లాడుతూ, సర్వ మానవ కళ్యాణం కోసం భారతదేశంలో వెలిసిన సూఫీ మహాత్ములు అల్లాహ్ అనుగ్రహంతో ఎన్నో మహిమలను ప్రదర్శించి మానవాళికి శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వ సందేశాన్ని అందించారని అన్నారు. అలాంటి మహనీయులలో హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు. జాతి, కులం, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా ప్రేమించిన మహానుభావుడు తాజుద్దీన్ బాబా అని కొనియాడారు. వారి 104వ ఊర్సు మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బాబా వారి పవిత్ర సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రేయస్సు కోసం, ముఖ్యంగా అమరావతి రాజధాని అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సుభిక్షం కోసం ప్రత్యేక దువా చేసినట్లు అల్తాఫ్ అలీ రజా బాబా వెల్లడించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని బాబా వారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు షరీఫ్‌కు చెందిన సూఫీ అతా ఉల్లా తాజ్ ఖాద్రి బాబా వారి అత్యంత ప్రియ శిష్యుడు సూఫీ అతా నిజాముద్దీన్ తాజ్ ఖాద్రి బాబా, విజయవాడకు చెందిన సూఫీ సయ్యద్



మొహమ్మద్ నజీర్ బాబా, హనుమాన్ జంక్షన్‌కు చెందిన సూఫీ అక్బర్ బాబాతో పాటు పలువురు సూఫీ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళలకు ధైర్యం కోసమే అభయ కార్యక్రమం

### - తుది దశకు అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు



**ఢిల్లీ :** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు తుది దశకు చేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 'మహిళల భద్రత – మా బాధ్యత' అంటూ అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నో పోరాటాల వలన మహిళలకు స్వేచ్ఛ వచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ధైర్యం కల్పించడానికి 'అభయ' కార్యక్రమాన్ని పోలీసులు ప్రారంభించారని తెలిపారు. చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. పిల్లలను తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని...కష్టపడి చదువుకొని, ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఈ సందర్భంగా పిల్లలకు ఆమె సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని అనిత సూచించారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే తక్షణమే 112కి కాల్ చేయాలని అన్నారు. చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వివరించారు. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకండి అంటూ పిల్లలకు హితవు పలికారు. ప్రతి పాఠశాల, కళాశాలల్లో కూడా అభయ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

## రాష్ట్రంలో జూలై 31న జర్నలిస్టుల డిమాండ్స్ డే

### - మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలి - పెన్షన్ సదుపాయం - ప్రమాద బీమా పునరుద్ధరించాలి - రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల










**విజయవాడ, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి జూలై 31న జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది... ఈ మేరకు మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలపై కార్యవర్గం చర్చించడం జరిగిందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో విపులంగా వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం కేటాయించాలని అలాగే పెన్షన్ సదుపాయం అమలు చేయాలని.. ప్రమాద బీమా ను పునరుద్ధరించాలని ఇలా ఆరు డిమాండ్లపై కార్యవర్గం తీర్మానం చేయడం జరిగింది అన్నారు. తాము లేవనెత్తిన అనేక అంశాలకు సంబంధించి రాష్ట్ర అధ్యక్ష.. కార్యదర్శులు వెంకట్రావు జి.ఆంజనేయులు.. ఇతర కార్యవర్గం సానుకూలంగా స్పందించిందని..జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించడంతో పాటు అదే సమయంలో ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కార్యవర్గం నిర్ణయించడం జరిగిందని గంట్ల శ్రీనుబాబు వివరించారు.. ప్రధాన డిమాండ్లతో ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన కార్యవర్గ సభ్యులతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు, విశాఖ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ సాంబశివరావు, ఉపాధ్యక్షులు పి.నగేష్ బాబు, జాయింట్ సెక్రటరీ గొడబ రాంబాబు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కటంతాడ మదన్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఖాదర్, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు భాష, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ రెబల్ తృణమూల్ వర్గంలో చేరిన మదన్ మిత్ర



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరో పెను సంచలనం నమోదైంది. మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధినేత్రి మమతా బెనర్జీకి కోలుకోలేని విధంగా గట్టి షాక్ తగిలింది. టీఎంసీలో కీలక నేత, మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మదన్ మిత్ర పార్టీకి గుడ్‌బై చెప్పారు. రీతాబ్రతా బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు టీఎంసీ వర్గంలో ఆయన చేరడం బెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. కమర్హతి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మిత్ర పార్టీని వీడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పార్టీ నాశనమై పోతోంది..పడవ మునిగిపోతోంది. ప్రజలు చనిపోతున్నారు. అయినా సరే, అభిషేక్ బెనర్జీని ఎలాగైనా కాపాడుకోవాలనే ధోరణిలోనే పార్టీ నిర్ణయాలు ఉన్నాయి. అభిషేక్ కనీసం ఆరు నెలలు లేదా ఏడాది పాటు పక్కకు తప్పుకోవాలని, పార్టీని మేము నిర్మిస్తామని స్వయంగా ఆయనకే సూచించాను. కానీ ఆయన దానికి నిరాకరించారు. పార్టీ అందరిదీ కాకుండా.. కేవలం అభిషేక్ బెనర్జీ చుట్టూనే తిరుగుతోంది.' అంటూ మదన్ మిత్ర సంచలన ఆరోపణలు గుప్పించారు. తన రాజీనా మాపై స్పందిస్తూ, 'తాను ప్రస్తుతం సాంకేతికంగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, కార్యాచరణ పరంగా తృణమూల్‌తో అన్ని బంధాలనూ తెంచుకున్నానని' స్పష్టం చేశారు. అలాగే మమతా బెనర్జీకి సవాల్ విసురుతూ... 'ఇదొక మారథాన్‌లాంటిది. రేసులో ఏ గుర్రం ముందుకెళ్తుందో కాలమే నిర్ణయిస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఆ ఓటమి తర్వాత పార్టీలో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా రోడ్డుకెక్కాయి. తిరుగుబాటు వర్గం చేతిలోకి ప్రధాన కార్యాలయం: రీతాబ్రతా బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవడంతో వివాదం పతాక స్థాయికి చేరింది.

**డ్యామేజ్ కంట్రోల్ ఫెయిల్:** పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు మమతా బెనర్జీ స్వయంగా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. పార్టీని గాడిలో పెట్టేందుకు మదన్ మిత్ర, కునాల్ ఘోష్‌లను జనరల్ సెక్రటరీలుగా నియమిస్తూ ప్రకటన కూడా చేశారు.

**నియామకం జరిగిన కొన్ని రోజులకే ట్విస్ట్:**

మమతా బెనర్జీ తనను జనరల్ సెక్రటరీగా నియమించిన కొద్ది రోజులకే మదన్ మిత్ర తిరుగుబాటు వర్గంలో చేరడం దీదీ నాయకత్వానికి ఎదురుదెబ్బగా మారింది. ఇటీవలి ఎన్నికల ఓటమి ఒకవైపు, పార్టీ కీలక నేతలు ఒక్కొక్కరుగా తిరుగుబాటు బావుటా ఎగురవేయడం మమతా బెనర్జీని ఆత్మరక్షణలో పడేశాయి. ముఖ్యంగా కుటుంబ పాలన, అభిషేక్ బెనర్జీకి ఇస్తున్న ప్రాధాన్యంపై పార్టీ సీనియర్లలో ఉన్న అసంతృప్తి ఇప్పుడు బహిర్గతమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తిరుగుబాటు వర్గం మరింత బలం పుంజుకుంటుందా? మమతా బెనర్జీ ఈ సంక్షోభం నుంచి పార్టీని ఎలా గట్టెక్కిస్తారు? అనేది ఇప్పుడు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన అంశంగా మారింది.


# సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## - దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు : రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్.నాయుడు









**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** సమాచార హక్కు చట్టం (సర్) ద్వారా ప్రజలు ఆశిస్తున్న పారదర్శకమైన, అవినీతి రహిత పాలనను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్.నాయుడు స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర సమాచార కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి మరియు అవినీతి నిర్మూలనతో కూడిన సుపరిపాలనను అందించడానికి సమాచార హక్కు చట్టం (సర్) ఒక దిక్సూచిలా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కేవలం సెక్షన్ 6(1) కింద దరఖాస్తులు స్వీకరించి సమాచారం ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులు బాధ్య తాయుతంగా పనిచేసేలా ఈ చట్టం నిర్దేశిస్తుందని తెలిపారు. వంద శాతం అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దానిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత స్వార్థానికి, వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ హెచ్చరించారు. సమాచార హక్కు చట్టం (సర్) లక్ష్య సాధనకు ప్రతి ప్రభుత్వ అధికారి ప్రజల పట్ల జవాబుదారీ తనం పెరగాలని, ప్రభుత్వ నిర్ణయాల ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, క్షేత్రస్థాయిలో అవినీతిని పూర్తిగా అరికట్టి, ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించాలని పేర్కొన్నారు. ఆర్టిఐ దుర్వినియోగంపై కఠిన నిర్ణయాలు – బ్లాక్‌లిస్ట్ ఇటీవల కాలంలో కొందరు అలవాటుగా పదే పదే దరఖాస్తులు చేస్తూ అధికారులను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. "రియల్ ఎస్టేట్" నేపథ్యంతో, సమాచారాన్ని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడటం, సివిల్ వివాదాలను సృష్టించడం వంటి అక్రమాలకు కొందరు పాల్పడుతున్నారు. ఇలాంటి వారిపై ఇప్పటికే కఠిన చర్యలు ప్రారంభించామని, ఇటీవల నా బెంచ్‌లోనే నలుగురు–ఐదుగురు అక్రమ దరఖాస్తుదారులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం జరిగిందని. కమిషనర్ పేర్కొన్నారు. ఆర్టిఐని దుర్వినియోగం చేసే వారి వివరాలను సేకరించి, అన్ని శాఖల అధిపతులకు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కలెక్టర్లు తమ తమ అధికారిక వెబ్‌సైట్లలో ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు కీలక మార్గదర్శకాలు... దరఖాస్తులను పరిష్కరించేటప్పుడు అఫిడవిట్లు, ఆధారాలను పరిశీలించి, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రజా ప్రయోజనం లేని, కేవలం ప్రభుత్వ పనిని నిలిపివేయాలనే ఉద్దేశంతో అడిగే భారీ సమాచార దరఖాస్తులను చట్టం యొక్క అసలు స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని నియంత్రించవచ్చని, ఇటువంటి కేసులను కమిషన్ కూడా సమీక్షిస్తుందన్నారు. సమాచారం అడిగినంత మాత్రాన దరఖాస్తుదారుడిని ప్రభుత్వానికి వ్యతిరేకిగా భావించకూడదని, అడిగిన సమాచారాన్ని ఇవ్వడం మన బాధ్యత. ఒకవేళ సమాచారం ఇవ్వలేకపోతున్నామంటే, మన నిర్ణయాత్మక ప్రక్రియలో ఎక్కడో లోపం ఉందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ఆర్టిఐ కింద దరఖాస్తుదారులు కోరే సమాచారాన్ని పారదర్శకంగా, నిబంధనలకు లోబడి, చట్టం పరిధిని, రికార్డుల లభ్యతను మరియు మినహాయింపులను పూర్తిగా అవగాహన చేసుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా సమాచార బోర్డులు, సిటిజన్ చార్టర్లు, మరియు జాబ్ చార్టర్లను ఏర్పాటు చేయాలని, కార్యాలయ సమాచారానికి సంబంధించిన 4(1)(ఎ) నిబంధనలను కచ్చితంగా మెయింటైన్ చేయాలన్నారు. దరఖాస్తుల నమోదు కోసం రిజిస్టర్–1 మరియు రిజిస్టర్–2లను నిరంతరం అప్‌డేట్ చేస్తూ నిర్వహించాలని, సెక్షన్ 6(1) కింద వచ్చే దరఖాస్తులను దరఖాస్తు అందిన నెల రోజుల్లోగా (30 రోజులు) కచ్చితంగా పరిష్కరించాలి. అయితే సమాచారం ఇవ్వడం లేదా నిబంధనల ప్రకారం ఎండార్స్‌మెంట్ ఇవ్వడం చేయాలన్నారు. కోరిన సమాచారం తమ కార్యాలయానికి సంబంధించినది కానిచో, సెక్షన్ 6(3) మరియు 5(3) నిబంధనల ప్రకారం 5 రోజుల్లోగా ఆ దరఖాస్తును సంబంధిత శాఖకు బదిలీ చేయాలని స్పష్టం చేశారు. దరఖాస్తులో థర్డ్ పార్టీ సమాచారం కోరినప్పుడు సెక్షన్ 11 నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని స్పష్టం చేశారు. సెక్షన్ 8(1), 8(1)(j), 8(1)(h), 8(1)(c), 8(1)(d) కింద కొన్ని రకాల రహస్య సమాచారాలు ఇవ్వడానికి వీలుండదు. అటువంటి సందర్భాలలో 'సెవరబిలిటీ' సూత్రం ప్రకారం, ఇవ్వకూడని సమాచారాన్ని మినహాయించి, మిగిలిన సమాచారాన్ని వేరు చేసి దరఖాస్తుదారునికి అందించాలని తెలిపారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు... సమాచార హక్కు చట్టం అనేది నిర్దేశిత కాలపరిమితితో కూడిన చట్టం, కాబట్టి నిర్ణీత కాలంలోగా దరఖాస్తులను పరిష్కరించడంలో ఎలాంటి ల్యాప్స్ (లోపాలు) ఉన్నా, చట్టప్రకారం కఠినమైన శిక్షలు/పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. అనకాపల్లి జిల్లాలో సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు కావడానికి నోడల్ అధికారులుగా ఉన్న ఆర్డిఓలు, జాయింట్ కలెక్టర్లు, మరియు జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. PIOలు, ఫస్ట్ అప్పీలేట్ అథారిటీలు మరియు కమిషన్ అంతా కలిసికట్టుగా పనిచేసి ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఇన్చార్జి డిఆర్ఓ వై.శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**అనకాపల్లి జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాల రికార్డుల పరిశీలన**

సమాచార కమిషనర్ జిల్లాలో వివిధ కార్యాలయాలలో ఆర్టీఐ అమలుపై రికార్డులను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, రవాణా శాఖ, జిల్లా విద్యా శాఖ, ఎన్టీఆర్ ఆసుపత్రి, మున్సిపల్ జోనల్ కార్యాలయం, సిపిఓ, డిఎం సివిల్ సప్లై, ల్యాండ్ సర్వే, ఆర్ డబ్ల్యు ఎస్, ఎండోమెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జిల్లా పంచాయతీ కార్యాలయాల రికార్డులను పరిశీలించారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - అర్జీల పరిష్కారం నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి - ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

## - పీజీఆర్ఎస్ కు 215, రెవెన్యూ క్లినిక్ కు 242 వినతులు : అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్






**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** పీజీఆర్ఎస్ అర్జీలను నిర్లక్ష్యం చేయ కుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో ప్రజా పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్‌తో పాటు ఇంచార్జ్ డిఆర్ఓ వై శ్రీనివాస్‌రావులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవిన్యూ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఏడి సర్వే, ఇరిగేషన్, జీవీఎంసీ, ఏడి అగ్రికల్చర్, మైనింగ్, ట్రైబల్ వెల్ఫేర్, లేబర్ ఆఫీస్, ఫిషరీస్, ఏపీఎస్ ఆర్టీసీ, డ్వామా, తాగునీరు తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలను కేవలం సమస్యలను పరిష్కరించడమే ముఖ్యం కాదని, ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని, గడువు ముగియక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖలలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ అమలు పనితీరుని శాఖల వారిగా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ–ఆఫీస్ తప్పనిసరిగా అమలు చేయాలని, సిబ్బంది అందరికి లాగిన్ ఉండాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. వాట్సాప్ గవర్నన్స్‌పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఫిర్యాదులను తిరస్కరించాల్సి వస్తే, దానికి సరైన కారణాలను తెలియజేస్తూ ఫిర్యాదుదారునికి లిఖితపూర్వక సమాచారం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్ అర్జీలు అధికంగా ఉన్న శాఖల అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేస్తూ, సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 215 అర్జీలు అందాయి. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్ కు 242 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్–500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని రేవంత్ తెలిపారు. గతేడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 108 దేశాల నుంచి పరిశ్రమలు పాల్గొన్నాయని గుర్తు చేశారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో తెలంగాణ వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తామని అన్నారు. ఈ లక్ష్యాల సాధనకు భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అవసరమని, అందుకే 'తెలంగాణ రైజింగ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం మంత్రులు, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు నగరంలోని పరిశ్రమలను దశలవారీగా తరలిస్తా మని, మెట్రో విస్తరణ చేపడతామని సీఎం వెల్లడించారు. డీజిల్‌తో నడిచే ఆర్టీసీ బస్సులను నగరం వెలుపలికి తరలించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసు కుంటున్నామని చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి జీరో ట్యాక్స్ విధించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి కాలుష్యరహితంగా మారుస్తామని, మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, పరిశ్రమల తరలింపుతో కూడిన ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)'గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సేవల రంగానికి అనుగుణంగా పునర్నిర్మిస్తామని చెప్పారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు 10 కిలో మీటర్ల పరిధిని తయారీ పరిశ్రమల (మ్యాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చిన రైతుల సేవలను ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని రేవంత్ అన్నారు. వారికి ఎలాంటి నష్టం జరగకుండా తగిన పరిహారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# అమరావతి చాంపియన్షిప్-2026 నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## - జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అమరావతి చాంపియన్షిప్-2026 క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో అమరావతి చాంపియన్షిప్-2026 నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం డీఆర్‌ఓ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి చాంపియన్షిప్-2026లో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావడానికి అన్ని శాఖలు సమష్టిగా కృషి చేయాలన్నారు. అండర్-17, అండర్-23 బాలురు, బాలికల విభాగాల్లో మొత్తం 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. జూలై 15 నుంచి 25 వరకు నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు, జూలై 26 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా స్థాయి అంతర్-నియోజకవర్గ పోటీలు, ఆగస్టు 20 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు, ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పోటీల నిర్వహణకు అవసరమైన వేదికలు, మౌలిక వసతులు, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, భద్రత, రవాణా, ప్రచార కార్యక్రమాలు, వాలంటీర్ల నియామకం తదితర అంశాల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, విద్యాశాఖ, యువజన సేవల శాఖ, క్రీడా శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.పాండురంగారావు, మున్సిపల్ కార్పొరేషన్ స్వర్ణ అవార్డు స్వర్ణ గ్రామ అధికారి హిమబిందు, డిప్యూటీ సీఈఓ బ్రహ్మయ్య, సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు రమణయ్య, దేవిక, పోలీసు, వైద్యారోగ్య, విద్య, నెహ్రూ యువ కేంద్రం, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు హరినాథపురంలోని పిబీఆర్ కార్యాలయంలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగరం నియోజకవర్గం పరిధిలోని పలువురు నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన కార్యాలయానికి విచ్చేసి పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాలలతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ దేవరకొండ సుజాతతో, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి, రంగనాయకుల స్వామి దేవస్థానం చైర్మన్ లెక్కల వెంకారెడ్డి, కార్పొరేటర్ రాజశేఖర్, శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ విజయమ్మతో పాటు పలువురు నేతల



పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ నిర్వహణను వేగవంతంగా చేపట్టాలి


## - డిప్యూటీ సీఈఓ బ్రహ్మయ్య




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను గూడూరు అర్బన్ గూడూరు మండలం చిల్లకూరు మండలాల్లో డిప్యూటీ సీఈవో బ్రహ్మయ్య అధికారులతో సమీక్షించారు. నేటితో ముగియనున్న సర్ ప్రక్రియ ఎంతవరకు డిజిటలైజేషన్ అయిందన్న విషయాలపై ఆయా అధికారులతో సమీక్షించారు. మంగళవారం గూడూరు డిఎల్‌డిఓ కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ సీఈఓ విలేకరులతో మాట్లాడుతూ సర్ ప్రక్రియను పారదర్శకంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులతో సమీక్షించమని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్ ప్రక్రియను ఈనెల 24 వరకు పొడిగించారని 100% పూర్తయ్యాలా ఈ లోపల బిఎల్‌ఓలు బిఎల్‌ఎలతో అలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా అర్హులైన ఓటర్లన్నీ డిజిటిలైజేషన్ అయ్యేలా చూడాలని సూచించారు. డిప్యూటీ సీఈవో వెంట డిఎల్‌డివో వాణిరెడ్డి, గూడూరు ఎంపీడీవో మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# గూడూరు ఆర్టీసీ డిపోలో మెగా సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సౌజన్యంతో గూడూరు పట్ట ణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో మెగా సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ ప్రత్యేక వైద్యశాల లకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని ఆర్టీసీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ప్రయాణికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి వైద్య సూచనలు అందించారు. డిపో మేనేజర్ పి.చెంచులక్ష్మి వైద్య శిబిరాన్ని పరిశీలించి, శిబిరం నిర్వహణలో పాల్గొన్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఉద్యోగుల ఆరోగ్య




పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, వైద్య బృందాలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - సేవా కార్యక్రమాలు, రక్తదానం, అన్నదానంతో సంబరాలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు హరినాథపురం ఎల్ఐసి కాలనీలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా గత రెండు రోజుల నుంచి నెల్లూరు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా కాల్చి, గజమాలలతో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చేత భారీ కేకును కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. పలువురు టిడిపి నాయకులు వేమిరెడ్డి కి శాలువాలతో సత్కరించి, పూల గుచ్ఛాలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గీతామయి వృద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లను పంపిణీ చేశారు. వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ దేవరకొండ సుజాత పాల్గొని విజయభాస్కర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ భాస్కర్ రెడ్డి ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని, భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఆయన కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజును ప్రజల మధ్య, కార్యకర్తల మధ్య, స్నేహితులు, బంధువుల మధ్య ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో వేలాది మంది కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

# జర్నలిస్ట్ నాగరాజుకు ఆర్థిక సహాయం చేసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

**గూడూరు, (రాజధాని వార్తలు):** గత కొంతకాలంగా అనారోగ్య సమస్య లతో బాధపడుతున్న జర్నలిస్ట్ తలారి నాగరాజుకు కంటి ఆపరే షన్ నిమిత్తం గూడూరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సేకరిం చిన 15 వేల రూపాయలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల చేతులు మీదుగా అందజేశారు. ఇటీవల కిడ్నీ సంబం ధిత అనారోగ్యంకు గురైన నాగరాజుకు గూడూరు మీడియా ప్రతినిధులు కొంత మొత్తాన్ని సేకరించి ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో కలిపి 40 వేల రూపాయలు అం దజేశారు. కంటి ఆపరేషన్‌కు మరికొంత మొత్తం అవసరం కావడంతో గూడూరు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు 15 వేల రూపాయలను తోటి జర్నలిస్ట్ దాతలతో కలిసి సేకరించారు. ఈ మొత్తాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాఘవేంద్ర (రఘు), వెంకటేశ్వర్లు, అనీల్, సలీం తదితరులు గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భవానీ జర్నలిస్టులు పాశం రవి, కోటి, సురేష్, ఇబ్రహీం, మస్తాన్, విజయ్, ఇమ్రాన్‌ల చేతులు మీదుగా నాగరాజు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తోటి జర్నలిస్ట్‌లకు ఆపద కలిగినపుడు సహక



రించడం తమ వంతు బాధ్యతగా భావిస్తున్నామన్నారు. నాగరాజుకు ఆర్ధిక సహాయం అందించిన గూడూరు జర్నలిస్ట్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలోని దాతలు కూడా నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజుకు స్వచ్ఛందంగా ఆర్ధిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంకు గురై విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ అల్తాఫ్‌ను గూడూరు జర్నలిస్ట్‌లు పరామర్శించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై కాంగ్రెస్ ధ్వజం

## - సూళ్లూరుపేట మీడియా సమావేశంలో నేతల విమర్శలు



**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** ప్రపంచ దేశాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, భారతదేశంలో మాత్రం ఆర్థిక విధ్వంసం, నీట్ పేపర్ లీకులు, రామమందిరం కుంభకోణాలతో దేశ భవి ష్యత్తు అంధకారంలోకి వెళ్తోందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆందో ళన వ్యక్తం చేశారు. మంగళవారం సూళ్లూరుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌నందు కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురువం బాబు, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మావుడూరు వెంకటాచలపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వాలు లేని రాష్ట్రాలపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, దీనిని రాహుల్ గాంధీ తీవ్రంగా ఎండగడుతున్నారని తెలిపారు. దేశంలో ప్రతి పౌరుడూ గళం విప్పకపోతే భవిష్యత్తు తరాలు నష్టపోతాయని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన విద్యా చట్టాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాల వల్ల ప్రాథమిక, జిల్లా పరిషత్ హైస్కూళ్లు పూర్తిగా నిర్వీర్యమై పోయాయి. విద్యావ్యవస్థ లోపాల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించవా అని ప్రశ్నించారు.

**డిజిటలైజేషన్‌పై వ్యతిరేకత:**

కేంద్రం తెచ్చిన 'సర్' ఓటర్ల డిజిటలైజేషన్ వల్ల ప్రజల్లో తీవ్ర తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు. అనంతరం సూళ్లూరుపేట ఇంచార్జ్ మావుడూరు వెంకటాచలపతి మాట్లాడుతూ, రాబోయే 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని, ఆయన ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజక వర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, టౌన్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## న్యాయ వ్యవస్థ స్వతంత్రత కోల్పోతున్నదా?

ఒక తండ్రి తన అయిదేళ్ల కుమారుడిని స్కూలుకు తీసుకువెళుతుండగా, ఒక ట్యాంకర్ వెనుకనుంచి వచ్చి ఢీకొనడంతో ఆ బాలుడు మరణించాడు. ఆ రోడ్డుకు ఫుట్‌పాత్ కానీ, రోడ్డు దాటేందుకు క్రాసింగ్ గుర్తులు కానీ లేవు. దేశంలో ఇలాంటి ఘటనలు పెద్ద సంఖ్యలో జరుగుతూనే ఉంటాయి కానీ ఉన్నత న్యాయస్థానం మాత్రం ఈ విషాద ఘటనపై అరుదైన రీతిలో స్పందించింది. నడిచి వెళ్లడం అనేది ఆర్టికల్ 19(1)(డి), ఆర్టికల్ 21 క్రింద ప్రాథమిక హక్కులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ ఆదేశాలు జారీ చేశారు. రహదారులను వాహనాల కోసమే కాకుండా పాదచారులకు అనువైన విధంగా నిర్మించాలని ఆయన చెప్పారు. భారతదేశంలో నడిచి వెళ్లడం అనేదానికి సాంస్కృతిక, మతపరమైన, రాజకీయ, సామాజిక విలువ ఉన్నదని కూడా ఆయన గుర్తు చేశారు. దండి యాత్ర, భూదానోద్యమం లాంటి చారిత్రక ఘటనలను జస్టిస్ నరసింహ ఉదహరించారు. నడిచి వెళ్లడమే ఒక ఘర్షణగా మారిన ఈ దేశంలో ఏటా సగటున 36,500 మంది పాదచారులు సరైన ఫుట్‌పాత్‌లు, క్రాసింగ్‌లు లేక మరణిస్తున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. 80శాతం పట్టణ రోడ్లలో సురక్షితమైన, నడిచివెళ్లే వారికి అనువైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. మెట్రో నగరాల్లో 44శాతం రోడ్లకు అసలు ఫుట్‌పాత్‌లే లేవు. ఉన్న ఫుట్‌పాత్‌లలో అత్యధికం ఇండియన్ రోడ్ కాంగ్రెస్ విధించిన నిబంధనలకు అనుగుణంగా లేవు. వికసిత్ భారత్, ట్రిలియన్ ఎకానమీ, విశ్వనగరాల గురించి మాట్లాడే ప్రభుత్వ పెద్దలకు దేశంలో నడిచివెళ్లే వారి దుస్థితి గురించి ఎంతవరకు తెలుసు? ప్రజల ప్రాథమిక హక్కులకు అనుగుణంగా చట్టాలు చేయకపోవడాన్ని ఈ సందర్భంగా జస్టిస్ నరసింహ ప్రశ్నించారు. మోటారు వాహనాల చట్టం చేసినప్పుడు నడిచి వెళ్లే ప్రజల ప్రాథమిక హక్కును గుర్తించలేదని, ఈ చట్టం కేవలం వాహనాల కోసమే చేసినట్లున్నదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ప్రధాన న్యాయమూర్తి కానున్న రెండో తెలుగువాడైన జస్టిస్ పీఎస్ నరసింహ నడకను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని తీర్పు ఇచ్చిన తర్వాత ప్రజల నుంచి విపరీతమైన ప్రతిస్పందన వచ్చింది. అనేక నగరాల్లో ఫుట్‌పాత్‌లు లేకపోవడం గురించి కథనాలు వస్తున్నాయి. రూల్ ఆఫ్ లా, స్వతంత్ర వైఖరి, ప్రమాణాల గురించి న్యాయవాదులు ముందుగా తెలుసుకోవాలని, విశ్వసనీయత పెంచుకోవాలని జస్టిస్ నరసింహ ఇచ్చిన మరో తీర్పుకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించింది. జస్టిస్ నరసింహ సూచించినట్లుగా న్యాయవాదులకు జాతీయ లీగల్ అకాడమీని ఏర్పర్చేందుకు సిద్ధమయింది. 'గురుబ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః' అని శ్లోకాలు చదవడం ప్రధానం కాదు, ఆ గురువులకు సరైన జీతాలు ఇవ్వాలి.. అని గుజరాత్ విద్యాలయాల్లో అధ్యాపకులకు కనీస వేతన స్కేలును వర్తింపచేయాలని జస్టిస్ నరసింహ ఇచ్చిన తీర్పును కూడా అనేకమంది స్వాగతించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ పేరిట రాజస్థాన్ గుజరాత్ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షులకు ముప్పు రాకుండా ఆయన అడ్డుకున్నారు. మండుటెండల్లో మంచి చినుకుల్లాగా అప్పుడప్పుడూ జస్టిస్ నరసింహ మాత్రమే కాదు, జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్, జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ నాగరత్న, జస్టిస్ విశ్వనాథన్ తదితరులు ఇచ్చిన కొన్ని మంచి తీర్పులను విస్మరించలేం. వందమీటర్ల ఎత్తు దాటితే ఆరావళి పర్వతాలను కూల్చివేయవచ్చని ఇచ్చిన తీర్పును పర్యావరణవేత్తల ఆందోళనతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిలిపివేశారు. పలు చెప్పుకోదగ్గ తీర్పులు అడపాదడపా సుప్రీంకోర్టు నుంచి వస్తున్నప్పటికీ న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరిస్తోందా అన్న చర్చ మాత్రం ఆగడం లేదు. దేశంలో ఉన్నత న్యాయస్థానం పాత్ర రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతున్న విషయం చర్చనీయాంశమవుతోంది. సుప్రీంకోర్టు అస్తిత్వం కోల్పోతోందని, ఎవరి నియంత్రణలోనో ఉన్నట్లుగా వ్యవహరిస్తోందని, ప్రాథమిక హక్కులను విస్మరిస్తోందని మాజీ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ఘటనను దేశం మరిచిపోకముందే గతవారం ఒక పిటిషనర్ నిండు కోర్టులో సీజేఐపై అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి ఘటనలు సర్వోన్నత న్యాయస్థానం పట్ల పెరుగుతున్న నిరాశా నిస్పృహలకు సంకేతాలుగా అభివర్ణించేవారున్నారు. మరో వైపు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున డబ్బు దొరికిన ఘటన రీత్యా ఆయనపై మహాభియోగం ప్రవేశపెట్టేందుకు పార్లమెంట్ సిద్ధమవుతోంది. న్యాయవ్యవస్థను ఆత్మరక్షణలో పడవేసేందుకు లభించే అవకాశాన్ని ప్రభుత్వం ఎందుకు వదులుకుంటుంది? రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ, అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలంటే న్యాయవ్యవస్థ స్వతంత్రత అవసరం అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్వయంగా స్టాక్ హోమ్‌లో జరిగిన ఒక సదస్సులో అభిప్రాయపడ్డారు. ప్రాథమిక హక్కులను కాపాడిన కేశవానంద భారతి, సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షించిన ఎస్.ఆర్ బొమ్మై తదితర కేసులను ఆయన ఉటంకించారు. ఈ తీర్పులు చరిత్ర పుటల్లో కెక్కాయి. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు స్వేచ్ఛగా సజావుగా ఎలాంటి బయటి ఒత్తిడి లేకుండా వ్యవహరించేందుకు సుప్రీంకోర్టు గతంలో పలుమార్లు జోక్యం చేసుకుంది. మరి గత కొన్నేళ్లుగా సుప్రీంకోర్టు నుంచి ఇలాంటి ఎన్ని అద్భుతమైన తీర్పులు వచ్చాయి? కొన్ని హైకోర్టుల నుంచి కూడా ఇటీవలి కాలంలో మంచి తీర్పులు వచ్చిన ఉదంతాలు లేకపోలేదు.

# రాష్ట్రంలో జూలై 31న జర్నలిస్టుల డిమాండ్స్ డే

## - మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలి - పెన్షన్ సదుపాయం ప్రమాద బీమా పునరుద్ధరించాలి : రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి జూలై 31న జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్య వర్గం తీర్మానించింది. ఈ మేరకు మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలపై కార్యవర్గం చర్చించడం జరిగిందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశంలో విపులంగా వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం కేటాయించాలని అలాగే పెన్షన్ సదుపాయం అమలు చేయాలని ప్రమాద బీమాను పునరుద్ధరించాలని ఇలా ఆరు డిమాండ్లపై కార్యవర్గం తీర్మానం చేయడం జరిగింది అన్నారు. తాము లేవనెత్తిన అనేక అంశాలకు సంబంధించి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రావు జి.ఆంజనేయులు ఇతర కార్యవర్గం సానుకూలంగా స్పందించిందని జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించడంతోపాటు అదే సమయంలో ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కార్యవర్గం నిర్ణయించడం జరిగిందని గంట్ల శ్రీనుబాబు వివరించారు. ప్రధాన డిమాండ్లతో ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులు కు వినతి పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన కార్యవర్గ సభ్యులతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు, విశాఖ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.సాంబశివరావు, ఉపాధ్యక్షులు పి.నగేష్ బాబు జాయింట్ సెక్రెటరీ గొడబ రాంబాబు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ. మదన్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఖాదర్ బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు భాష హమీద్ తదితరులు పాల్గొన్నారు.


# ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ గడువు జూలై 24 వరకు పొడిగింపు : తహసీల్దార్ సరస్వతి



**కరప, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువును ఈ నెల 24వ తేదీ వరకు భారత ఎన్నికల సంఘం పొడిగించినట్లు కరప మండల తహసీల్దార్ ఎ.ఎల్. సరస్వతి తెలిపారు. భారత ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం 2026 జూలై 1ను అర్హత తేదీగా నిర్ణయించి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తారని, ఇదే కాలంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కూడా చేపడతారని తెలిపారు. అనంతరం జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా (డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్)ను ప్రచురించనున్నట్లు చెప్పారు. ముసాయిదా జాబితా విడుదల అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తారని, అందిన దరఖాస్తులను విచారణ, పరిష్కార ప్రక్రియను సెప్టెంబర్ 28లోపు పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. అనంతరం అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేయనున్నట్టు ఆమె తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు తమ వివరాలను సంబం ధిత బీఎల్‌ఓల వద్ద ధృవీకరించుకోవాలని, అవసర మైతే నిర్ణీత గడువులోపు పేరు చేర్పు, తొలగింపు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సరస్వతి విజ్ఞప్తి చేశారు.

# ఆర్భాటంగా మరిడమ్మ తొలి జాగరణ ఉత్సవం...డిసిసిబి ఛైర్మన్ చే ప్రారంభం






**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం ప్రజల ఇలవేల్పు దేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాడ మాస ఉత్సవాలు ఆలయ తొలి జాగరణ ఉత్సవంతో ఎంతో ఆర్భాటంగా ప్రారంభమయ్యాయి. ఈ జాగరణ ఉత్సవాలను జనసేన జిల్లా అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ నుంచి ఆగస్టు 19వ తేదీ వరకు సుమారు 45 రోజులు పాటు జరిగే ఆషాడ మాస ఉత్సవాలకు ఘనంగా ప్రారంభం జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి, వంశపారంపర్య ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష కుటుంబీకుల ఆధ్వర్యంలో తొలి జాగరణ ఉత్సవం అతివైభవంగా నిర్వహించారు. చింతపల్లి శ్రీహర్ష దంపతులు వారి కుటుంబం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచిన పల్లకిని మోస్తూ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం రాత్రి అంతా తెల్లవారే వరకు ఈ జాగరణ ఉత్సవాలు పెద్దాపురం పురవీధుల్లో కొనసాగే ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో ఆలయ పరిసర ప్రాంతాలని దేదీప్యమానంగా వెలిగిపోగా జాగరణ ఉత్సవంలో అమ్మవారి కోసం సిద్ధం చేసిన హంస వాహనం, ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన కృత్రిమ ఎడ్ల బండి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతర ఉత్సవాలను తిలకించేందుకు పెద్దాపురం సామర్లకోట పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి రావడంతో ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పెద్దాపురం డిఎస్పి ఏబిజీ తిలక్ ఆధ్వర్యంలో సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్ఐ పాపారావులు వారి సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. అడుగడుగునా మరిడమ్మ అమ్మవారికి ప్రజలు హారతులు పడుతూ, కొబ్బరికాయలు కొడుతూ ఆనందంతో పూజాతికాలు చేపట్టారు. ఇంకా ఆలయ సిబ్బంది, రెవెన్యూ మున్సిపల్, సిబ్బంది, విద్యుత్ సిబ్బంది రాత్రంతా జాగరణలో పాల్గొని ప్రజలకు విశేష సేవలు అందించారు. ఉత్సవాల్లో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వరి పంటకు భీమా నమోదు తప్పనిసరి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** "ఎల్ నినో" ప్రభావంతో వాతావరణంలో మార్పులు దృష్ట్యా వరి రైతులు భీమా నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ పిలుపునిచ్చారు. ఖరీఫ్ 2026 సీజన్ కి సంబంధించి పొలం పిలుస్తుంది కార్యక్రమం సామర్లకోట మండలంలో మంగళవారం ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి మురళీధర్ అచ్చంపేట గ్రామంలో ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా "ఎల్ నినో" గురించి రైతులకు ఆయన వివరించారు. "ఎల్ నినో" కారణంగా తక్కువ వర్షాలు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, అందుకని రైతులందరూ త్వరగా నాట్లు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ఈ ఏడాది ఈ పంటలో నమోదు అయిన, అవ్వబోతున్న భూ యజమానులు, కౌలు రైతులు "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన" కింద వరి పంటకు పంటల బీమా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ సంవత్సరం కాకినాడ జిల్లాను ఐసీఐసీఐ లంబార్డు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి ఇచ్చినట్టు చెప్పారు. బ్యాంకులో రుణం తీసుకున్న రైతులు సంబంధించిన బ్యాంకు మేనేజర్ లేదా ప్రాథమిక సహాయ సంఘ ముఖ్య నిర్వహణ అధికారి ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని ఎకరాకు వరి పంటకు రూ. 760 ప్రీమియం చెల్లించి పంటలు బీమా చేయించుకోవాలని వరి రైతులకు ఆయన సూచించారు. పంటల బీమా నమోదుకు రుణం పొందని రైతులు రైతు స్వీయ ధ్రువీకరణ పత్రం (పంట మరియు విత్తన విస్తీర్ణం ధ్రువీకరణ పత్రం)తో పాటు ఆధార్, భూమి పాస్ బుక్, మొబైల్ నెంబర్‌తో "నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్" పోర్టర్‌లో లేదా "కామన్ సర్వీస్ సెంటర్"లో నమోదు చేసుకోవచ్చునన్నారు. ఖరీఫ్ పంటలు బీమా వరి పంటకు నమోదుకు చివరి తేదీ ఆగస్టు 15వ తేదీ అన్నారు. పంటల భీమా నమోదుకు రైతు గుర్తింపు సంఖ్య (11 అంకెలు) కలిగి ఉండాలని, లేనివారు దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించాలని రైతులకు సూచించారు. రైతులకు కావలసిన ఎరువులు సామర్లకోట మండలంలో ఉన్న 8 సొసైటీలో, ప్రైవేట్ డీలర్స్ వద్ద ఉంచడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ ఫ్రేమ్ వర్క్ యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే విధానం గురించి వివరించారు. అదేవిధంగా జీవన ఎరువులైన ఫాస్ఫరస్ సాల్యుబిలైజర్ బాక్టీరియా, పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా, అజోస్పిరిల్లమ్ బ్యాక్టీరియా గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కమల, రూప వీఏఏ నవాజ్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో 88.21 ఓటర్లకు డిజిటలైజేషన్ పూర్తి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వాటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో సామర్లకోట మండలంలో ఇప్పటి వరకు 88.21 సాత ఓటర్లకు సంబంధించి డిజిటలైజేషన్ కార్యక్రమం పూర్తి చేసినట్టు తాసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన తెలుపుతూ సర్ సర్వేకు ఎన్నికల కమిషన్ ఎన్యుమరేషన్కు మరో 10 రోజులు పాటు నిర్వహించేందుకు గడువు పొడిగించినట్టు తెలిపారు. సామర్లకోట మండల పరిధిలో మొత్తం 71,261 ఓటర్లు ఉండగా 69 పోలింగ్ కేంద్రాలు, 69 మంది బిఎల్‌ఓలు ఉన్నారన్నారు. కాగా జూలై 14వ తేదీ నాటికి డిజిటలైజేషన్ పూర్తయిన ఓటర్ల సంఖ్య 62,859 కాగా మిగిలిన ఓటర్ల సంఖ్య 8,402 గా ఉన్నట్టు చెప్పారు. మిగిలిన 8,402 మంది ఓటర్లలో మరణించిన వారు 2,908, గ్రామాంతరం వెళ్లిన వారు 2,707, డబల్ ఎంట్రీగా ఉన్నవారు 1,101, ఆచూకీ తెలియని ఓటర్లు 1,686 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. అయితే ఎన్యుమరేషన్ ప్రక్రి యకు ఈనెల 24వ తేదీ వరకు గడువు పెంచినందున ఇంకా నమోదు కాని ఓటర్లు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 31న ఓటరు జాబితా ముసాయిదా ప్రకటించనుం డగా దానిపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఆగస్టు 30వ తేదీవరకు చేసుకోవాలన్నారు. తదుపరి ఆగస్టు 31న మరలా ముసాయిదా జాబితా ప్రకటిస్తారన్నారు. తిరిగి దానిపై సెప్టెంబర్ 28 వరకు సవరణకు సమయం ఉంటుందన్నారు. విచారణ అనంతరం అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని ఈ సందర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర రెడ్డి వివరించారు.

# మామ్-టు-బీ వైబ్స్..సమంత యోగా ట్రిప్ హైలైట్





టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన జీవితంలోనే అత్యంత మధురమైన క్షణాలు ఆస్వాదిస్తోంది. ఇటీవల ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డ్ సృష్టించింది. మూవీ 100 కోట్ల క్లబ్ లో చేరింది. ఈ సక్సెస్ ఆనందంలో ఉన్న సమంత, ప్రస్తుతం ప్రెగ్నెన్సీ బ్రేక్ తీసుకుని తన భర్త రాజ్ నిడిమోరుతో కలిసి థాయిలాండ్‌లో వెకేషన్‌కు వెళ్ళింది. అక్కడి వెల్‌నెస్ రిసార్ట్‌లో యోగా చేస్తూ, ప్రశాంత మైన సమయాన్ని గడుపుతున్న ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోవడంతో అవి కాస్తా వైరల్ అవుతున్నాయి. వరుస ప్రమోషన్లు, షూటింగ్‌ల తర్వాత సమంత కాస్త నెమ్మదించి తన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టింది. థాయిలాండ్‌లోని హువా హిన్‌లో ఉన్న లగ్జరీ 'చివా-సోమ్' వెల్‌నెస్ రిసార్ట్‌కు తన భర్తతో కలిసి బాబీమూన్ కోసం వెళ్లింది. "వెల్‌నెస్ ట్రావెల్ అంటే నాకు ఎప్పుడూ చాలా ఇష్టం" అంటూ అక్కడి అందమైన వాతావరణాన్ని, సంప్రదాయ థాయ్ ఆర్కిటెక్చర్‌ను చూపిస్తూ సమంత కొన్ని పిక్స్ షేర్ చేసింది. ప్రతి ఫోటోలో ఆమె స్టైల్‌తో ఫాన్స్‌ను మంత్రముగ్ధులను చేసింది. ఇక షేర్ చేసిన ఫోటోలలో సమంత యోగా మ్యాట్‌పై కూర్చుని మనఃశాంతితో యోగాసనాలు వేస్తూ కనిపించింది. కంఫర్టబుల్ వర్కౌట్ దుస్తులు ధరించి, బాడీని స్ట్రెచ్ చేస్తూ యోగా ప్రాక్టీస్ చేసింది. ఇక మరో పిక్‌లో లేటెస్ట్ పిక్స్‌లో ఆమె బ్లూ-టోన్డ్ ప్రింటెడ్ ట్యూబ్ టాప్, బ్లాక్ ట్రౌజర్స్ ధరించి సూపర్ స్టైలిష్‌గా మరియు ట్రెండీగా మెరిసిపో తోంది. ఇక ఆమె ఇచ్చిన ఈ ఫోజులు, ఆమె ప్రెగ్నెన్సీ గ్లోతో కూడిన ఫ్యాషన్ సెన్స్‌ను హైలైట్ చేస్తూ అభిమానులను విపరీ తంగా ఆకట్టుకుంటున్నాయి.. వెకేషన్‌లో సేదతీరుతున్నా కూడా సమంత తన సక్సెస్‌ను ఎంజాయ్ చేయడం మర్చిపో లేదు.

ఆమె చేతిలో ఐప్యాడ్‌తో ఒక ఫోటో షేర్ చేసింది. అందులో 'మా ఇంటి బంగారం' సినిమా రూ. 100 కోట్ల మైల్‌స్టోన్ సాధించిన పోస్టర్ ఉంది. ఇక నటిగా, సహ-నిర్మాతగా తను సాధించిన ఈ ఘనతను హాలిడేలో చూసు కుంటూ ఆమె మురిసిపోయింది. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు ఈ రేంజ్ రికార్డు కొట్టడం ఇదే తొలిసారి. కడుపు లోని బిడ్డ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కోసం సమంత తీసుకున్న ఈ యోగా ట్రిప్ నిర్ణయం చాలామందికి స్ఫూర్తినిస్తోంది. "నా ప్రెగ్నెన్సీ వల్ల చిన్న గ్యాప్ తీసుకుంటున్నాను.. మెటర్నిటీ లీవ్ తర్వాత మళ్లీ సరికొత్త సినిమాతో మీ ముందుకు వస్తా" అని సమంత ఇదివరకే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ సూపర్ మామ్-టు-బీ వైబ్స్ ఇలాగే కొనసాగుతూ, ఆమె ఆరోగ్యంగా మాతృత్వాన్ని ఆస్వాదించాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.

# కిరణ్ అబ్బవరం.. భలే లైనప్



బ్యాగ్రౌండ్ లేకుండా సినీ రంగంలో ఎదగడం అంత తేలిక కాదు. ముఖ్యంగా హీరోగా నిలదొక్కుకోవడం, స్టార్ ఇమేజ్ సంపాదించడం మరీ కష్టం. చాలా కొద్దిమంది మాత్రమే ఈ జాబితాలో ఉంటారు. 'రాజావారు రాణివారు' అనే లవ్ స్టోరీతో నటుడిగా పరిచయం అయిన కిరణ్ అబ్బవరం మీద ఆ సినిమా రిలీజైనపుడు ఎలాంటి అంచనాలు లేవు. థియేటర్లలో పెద్దగా ఆడని ఈ చిత్రం.. ఓటీటీలో మంచి స్పందన తెచ్చుకుంది. తర్వాత కిరణ్ నటించిన రెండో సినిమా 'ఎస్ఆర్ కళ్యాణమండపం' కొవిడ్ టైంలో రిలీజై మంచి ఓపెనింగ్స్ తెచ్చుకుని కిరణ్‌కు మంచి పేరు తెచ్చిపెట్టింది. దీంతో అతడికి అవకాశాలు వరుస కట్టాయి. ఐతే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే చందాన హడావుడిగా చేసిన సినిమాలు కిరణ్ కెరీర్‌ను దెబ్బకొట్టాయి. దీంతో అతడికి జ్ఞానోదయం అయింది. తర్వాత జాగ్రత్తగా సినిమాలు చేశాడు. ఈ క్రమంలోనే క, కే ర్యాంప్‌లాంటి సూపర్ హిట్లు పడ్డాయి. దీంతో కిరణ్ రేంజ్ మారిపోయింది. ఇప్పుడు కిరణ్ నుంచి రాబోతున్న 'చెన్నై లవ్ స్టోరీ' రూ. 35 కోట్ల బిజినెస్ చేయడం విశేషం. ఇది కచ్చితంగా బ్లాక్ బస్టర్ అయ్యే సినిమా అనే అంచనాలున్నాయి. మరోవైపు భరత్ కమ్మతో కలిసి అమేజాన్ ప్రైమ్ కోసం 'గువ్వలచెరువు ఘాట్' అనే వెబ్ మూవీ చేశాడు కిరణ్. దాని మీదా మంచి అంచనాలుండగా.. స్వీయ దర్శకత్వంలో ఒక సినిమాను ఇటీవలే మొదలుపెట్టాడు కిరణ్. ఇది కాక సుకుమార్ శిష్యుడు వీర కోగటం దర్శకత్వంలో కిరణ్ చేయబోతున్న సినిమా గురించి ఇండస్ట్రీలో ఆల్రెడీ డిస్కషన్ నడుస్తోంది. ప్రస్తుతం రాయలసీమ బ్యాక్ డ్రాప్ అన్నది ఇండస్ట్రీలో సక్సెస్ సెంటిమెంట్‌గా మారింది. మా ఇంటి బంగారం, లెనిన్ పెద్ద హిట్లవడంతో ఈ నేపథ్యానికి క్రేజ్ పెరిగింది.

కిరణ్, వీర సినిమా బ్యాక్ డ్రాప్ రాయలసీమే. కర్నూలు నగరంలో సాగే థ్రిల్లర్ కథ ఇది. సుకుమార్ ఓకే చేసిన స్క్రిప్టు కావడం, ఆయన నిర్మాణ భాగస్వామిగా కూడా వ్యవహరించనుండడంతో ఇది కిరణ్‌కు మరో మంచి హిట్ అవుతుందనే అంచనాలున్నాయి. సుకుమార్ అన్న కొడుకు అశోక్, యువ నిర్మాత వంశీ నందిపాటి కలిసి నిర్మించే ఈ చిత్రం సెప్టెంబరు చివరి వారంలో సెట్స్ మీదికి వెళ్లనుంది. బుధవారం పుట్టిన రోజు జరుపుకుంటున్న కిరణ్.. రాబోయే ఏడాది కాలంలో క్రేజీ సినిమాలతో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు.

# స్టార్ హీరోలతో రుక్మిణి.. కానీ 'మెయిన్ హీరోయిన్' గుర్తింపు ఎక్కడ?



కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్ ప్రస్తుతం బిజీగా ఉన్న హీరోయిన్లలో ఒకరు. వరుసగా భారీ పాన్ ఇండియా సినిమాల్లో ఛాన్సులు దక్కించుకుంటూ బిజీబిజీగా గడుపుతున్నారు. అయితే ఆ జర్నీలో ఒక ఆసక్తికరమైన చర్చ వినిపిస్తోంది. పెద్ద హీరోల సినిమాల్లో ఛాన్స్ దక్కుతున్నప్పటికీ, ఆ ప్రాజెక్టుల్లో ఆమెను ఫిమేల్ లీడ్ రోల్‌లో కాకుండా కీలక పాత్రల్లోనే ఎక్కువగా చూస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిజానికి రుక్మిణి వసంత్‌కు యాక్టింగ్ పై ఉన్న ఇంట్రెస్ట్, ఎడ్యుకేషన్ బ్యాక్ గ్రౌండ్ ఆమెను ఇతర హీరోయిన్లలో ప్రత్యేకంగా నిలబెట్టాయి. లండన్‌లోని ప్రముఖ రాయల్ అకాడమీ ఆఫ్ డ్రామాటిక్ ఆర్ట్స్‌లో యాక్టింగ్ ట్రైనింగ్ తీసుకున్న ఆమె, 2019లో కన్నడ చిత్రం బీర్బల్ ట్రైలజీ కేసు 1తో సినీ రంగంలో అడుగుపెట్టారు. స్టార్టింగ్ నుంచి యాక్టింగ్‌కు ఇంపార్టెన్స్ ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే ఆమె కెరీర్‌కు అసలైన జోష్ తీసుకొచ్చింది సప్త సాగరాలు దాటే చిత్రం. ఆ సినిమాలో ఆమె పోషించిన పాత్ర ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. ఆ చిత్ర విజయంతో రుక్మిణి పేరు సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఒక్కసారి వినిపించడం ప్రారంభమైంది. నటనకు ఇంపార్టెన్స్ ఉన్న పాత్రలను కరెక్ట్‌గా పోషించగల నటిగా ఆమెకు గుర్తింపు లభించింది. దీని తర్వాత వచ్చిన అవకాశాలు కూడా చిన్నవి కావు. కాంతార: చాప్టర్ 1 సినిమాలో నటించజడం ఆమె కెరీర్‌లో మరో మెయిన్ టర్నింగ్. ఆ సినిమా ద్వారా ఆమెకు మరింత ఫేమ్ లభించే అవకాశం వచ్చింది. అదే సమయంలో తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరవ్వడం ప్రారంభమైంది. ప్రస్తుతం రుక్మిణి వసంత్ చేతిలో ఉన్న ప్రాజెక్టులను చూస్తే, సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యంత క్రేజీ కాంబినేషన్లలో ఆమె ఛాన్స్ సంపాదించుకున్నట్లు క్లియర్‌గా తెలుస్తోంది. యష్ నటిస్తున్న టాక్సిక్, జూనియర్ ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న డ్రాగన్, రజనీకాంత్ కొత్త చిత్రం ధర్మన్ వంటి భారీ ప్రాజెక్టుల్లో ఆమె నటిస్తున్నారు. ఇవన్నీ పాన్ ఇండియా రేంజ్‌లో ఫుల్ హైప్ ఉన్న సినిమాలే. అయితే ఇక్కడే ఒక ప్రశ్న తలెత్తుతోంది. ఆ సినిమాల్లో రుక్మిణి రోల్స్ ఎంత ఎఫెక్టివ్‌వి అయినా.. ఆమెను మెయిన్ హీరోయిన్‌గా ప్రొజెక్ట్ చేస్తున్నారా అనే చర్చ కొనసాగుతోంది. ముఖ్యంగా సప్త సాగరాలు దాటి వంటి చిత్రంతో తన యాక్టింగ్ స్టామినా ప్రూవ్ చేసుకున్న తర్వాత, కథ మొత్తం తన పాత్ర చుట్టూ తిరిగే సినిమాలు కూడా ఆమెకు రావాల్సిన అవసరం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు యష్, ఎన్టీఆర్, రజనీకాంత్ వంటి అగ్ర హీరోల చిత్రాల్లో అవకాశాలు దక్కడం చిన్న విషయం కాదు. ఆ ప్రాజెక్టుల విజయాలు ఆమె రేంజ్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. ఆ తర్వాత రుక్మిణిని మెయిన్ హీరోయిన్‌గా నటించే ఛాన్సులు రావచ్చని సినీ ప్రియులు అంచనా వేస్తున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# శ్రీలీల పనైపోయినట్లేనా...?



టాలీవుడ్‌లో వరుసగా స్టార్ హీరోలకు జోడీగా నటించి ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారిన ముద్దుగుమ్మ శ్రీలీల. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ధమాకా హిట్‌తో ఏకంగా అరడజను సినిమాలను ఈ అమ్మడు దక్కించుకున్న విషయం తెల్సిందే. మహేష్‌బాబు గుంటూరు కారం సినిమాలో హీరోయిన్‌గా నటించడం ద్వారా స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారుతుందని అంతా భావించారు. కానీ శ్రీలీల కెరీర్‌లో ఎంత స్పీడ్‌గా ఎదిగిందో, అంతే స్పీడ్‌గా డౌన్ అయిందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా సోషల్ మీడియాలో శ్రీలీల గురించి విమర్శలు వినిపిస్తున్నాయి. స్టార్ హీరోల సినిమాల్లో శ్రీలీలకు అవకాశాలు రావడం లేదు. చిన్న హీరోలతో సరి పెట్టుకోవాల్సిందే అని, మళ్లీ మొదటి నుంచి శ్రీలీల కెరీర్‌ను ప్లాన్ చేసుకోవాల్సిందే అంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలీల ప్రస్తుతం చేస్తున్న పెద్ద సినిమాలు ఏమీ లేవు. గత ఏడాది ఈమె నటించి రాబిన్‌హుడ్, జూనియర్, మాస్ జాతర సినిమాలు వచ్చాయి. ఆ మూడు సినిమాలు తీవ్రంగా నిరాశ పరిచాయి. అయితే ఈ ఏడాదిలో పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా పర్వాలేదు అనిపించినా, శ్రీలీల పెద్దగా హైలైట్ కాలేదు అనేది చాలా మంది అభిప్రాయం. ఆ కారణంగానే శ్రీలీలను మెల్ల మెల్లగా ఫిల్మ్ మేకర్స్ సైడ్ చేస్తున్నారా అనే అనుమానాలను సోషల్ మీడియాలో కొందరు నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు. ఆ మధ్య అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి పూజా హెగ్డేను తప్పించిన విషయం తెల్సిందే. ఇప్పుడు మరో బిగ్ హీరో సినిమా నుంచి శ్రీలీలను తప్పించారు అనే వార్తలు గుప్పుమంటున్నాయి. తమిళ్‌లో పరాశక్తి సినిమాతో ఎంట్రీ ఇచ్చిన శ్రీలీలకు నిరాశే మిగిలింది. దాంతో మళ్లీ తమిళ్ ఆఫర్ వస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందబోతుంది. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాలేదు. కానీ సినిమా గురించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతుందని తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అజిత్ కుమార్ స్వయంగా ఈ సినిమాను నిర్మించేందుకు రెడీగా ఉన్నాడని కూడా సమాచారం అందుతోంది. తన సొంత బ్యానర్‌లో సినిమా కనుక అజిత్ ఒకటికి రెండు సార్లు జాగ్రత్తలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే హీరోయిన్, ఇతర నటీనటుల విష యంలో అజిత్ కుమార్ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇంతకు ముందు అజిత్‌కు జోడీగా శ్రీలీలను దర్శకుడు అధిక్ ప్లాన్ చేశాడు. ఆమెతో చర్చలు జరపడంతో పాటు, అడ్వాన్స్ కూడా ఇచ్చారనే వార్తలు వచ్చాయి. పరాశక్తి సినిమా నిరాశను మిగల్చడంతో శ్రీలీల విషయంలో కోలీవుడ్‌లో ఆసక్తి తగ్గింది. ఆ సినిమా హిట్ అయ్యి ఉంటే తప్పకుండా అజిత్ కుమార్‌కు మరో ఆలోచన లేకుండా శ్రీలీల హీరోయిన్‌గా నటించి ఉండేది. కానీ ఇప్పుడు ఆలోచన మారిందనే ప్రచారం జరుగుతోంది. లెనిన్‌లో ఎలా అయితే శ్రీలీలను తొలగించి మరో హీరోయిన్‌ను ఎంపిక చేశారో అలాగే అజిత్, అధిక్ మూవీలోనూ శ్రీలీలను తప్పించి మరో హీరోయిన్‌ను నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో కోలీవుడ్‌లో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ఆమెను ఈ సినిమాలో అజిత్‌కు జోడీగా నటింపజేయడానికి చర్చలు జరుగుతున్నాయని కోలీవుడ్‌లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఆ విషయమై దర్శకుడు అధిక్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. నిజంగానే శ్రీలీలను అజిత్ మూవీ నుంచి తొలగిస్తే కెరీర్ పరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అంతే కాకుండా శ్రీలీల పనైపోయిందని కూడా పలువురు కామెంట్స్ చేస్తున్నారు. అయితే శ్రీలీల బౌన్స్ బ్యాక్ కావడం ఖాయం అని ఆమె అభిమానులు కొందరు ఉదాహరణలతో సహా చెబుతున్నారు. మరి శ్రీలీల బౌన్స్ బ్యాక్ అయ్యేనా? స్టార్ హీరోలకు జోడీగా ఈ అమ్మడు నటించే అవకాశాలు దక్కించుకునేనా చూడాలి.

# అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యం : జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర రెడ్డి

## - సాంకేతిక నేరాలపై నిఘా పెట్టాలి : రేంజ్ ఐజిపి గోపీనాథ్ జట్టి - న్యాయ-పోలీస్ వ్యవస్థల సమన్వయం అవసరం : ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం.బబిత - నేరాల నియంత్రణకు వినూత్న చర్యలు : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్








**విజయనగరం, (రాజధాని వార్తలు):** రెవెన్యూ, పోలీసు మరియు ఇతర ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో, సమిష్టి బాధ్యతతో పనిచేయడం వల్లే విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టరు అండ్ జిల్లా మేజిస్ట్రేట్ ఎస్.రామసుందర రెడ్డి, ఐఎఎస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అర్ధ సంవత్సర నేర సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో ఒకే తాటిపై పనిచేస్తున్నాయని అభినందించారు. అధికారులు ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగిస్తూ, జిల్లాను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

**సాంకేతిక నేరాలపై నిఘా పెట్టాలి : రేంజ్ ఐజిపి గోపీనాథ్ జట్టి**

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం రేంజ్ ఐజిపి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ రాబోయే 5 నుండి 10 ఏళ్లలో నేరాల సరళి పూర్తిగా మారిపోతుందని భవిష్యత్తులో 60 శాతం సైబర్, సోషల్ మీడియా నేరాలే ఉంటాయని హెచ్చరించారు. పోలీసు అధికారులు సాంకేతిక నైపుణ్యాలను, నూతన చట్టాలపై అవగాహనను పెంచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. తాత్కాలిక ప్రతిష్ఠ కోసం కాకుండా పోలీసు వ్యవస్థ ప్రతిష్టను శాశ్వతంగా ఉండేలా పనిచేయాలన్నారు.

**న్యాయ-పోలీస్ వ్యవస్థల సమన్వయం అవసరం: ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి - ఎం.బబిత**

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం.బబిత మాట్లాడుతూ, జిల్లాలో పోక్సో కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు . కోర్టు విధులను మరింత సులభతరం చేసేందుకు 'కోర్టు లైజన్ అధికారులను' నియమించాలని, సాక్షులకు సరైన రక్షణ కల్పించాలని మరియు నాన్ బెయిలబుల్ వారంట్లను సకాలంలో అమలు చేయాలని సూచించారు.

**నేరాల నియంత్రణకు వినూత్న చర్యలు : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ గత ఆరు నెలల్లో జిల్లా పోలీసు శాఖ సాధించిన ప్రగతిని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే మహిళలపై దాడులు, గ్రేవ్ కేసులు మరియు రహదారి ప్రమాదాలు తగ్గాయన్నారు. మహిళల రక్షణ కోసం 'శక్తి యాప్'పై విస్తృత అవగాహన, గ్రామాల్లో రాత్రి బస చేసే 'పల్లె నిద్ర' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ రూ.3.50 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశామని, నిందితులపై నిఘాకు '360 డిగ్రీస్ యాప్', సిసి కెమెరాలు, డ్రోన్లను వాడుతున్నామని ఎస్పీ వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎక్సైజ్, రవాణ, ఆర్టీసి, మున్సిపాల్టీ, విద్యుత్, మహిళా శిశు సంక్షేమ శాఖ, మెడికల్ అండ్ హెల్త్ తదితర వివిధ శాఖల ముఖ్య అధికారులు, డిఎస్పీలు ఎస్.రాఘవులు, ఆర్.గోవిందరావు, పివివి నర్సింహారావు, ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు ఇన్స్పెక్టర్లు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి

## - ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం గజపతినగరంలో జరిగిందని ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. ఆయన అందించిన వివరాల ప్రకారం బొండపల్లి మండలం, కనిమేరక గ్రామానికి చెందిన 17 సంవత్సరాల వయసు గల లోచర్ల గణేష్ గజపతినగరంలో నివాసం ఉంటున్న తన అక్క అయిన అశ్విని ఇంటికి చుట్టారికానికి మంగళవారం వచ్చాడని స్సై కే కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో లోచర్ల గణేష్ గజపతి నగరం ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ సమీపంలో గల శ్రీ మేఘన వాటర్ సర్వీసింగ్ సెంటర్ దగ్గరకు వెళ్లాడని, సరదాగా అక్కడ ఉన్న వాటర్ పంప్ సెట్‌ను పట్టుకున్నాడని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు.

ప్రమాదవశాత్తు ఆ పంపు సెట్‌కు విద్యుత్ సరఫరా జరిగి ఉన్నందున ఆ పంపు సెట్‌ను పట్టుకున్న తన కుమారుడు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే చనిపోయాడని లోచర్ల రాము (తల్లి/ తండ్రి) తెలియజేశారని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు అన్నారు. (తల్లి/ తండ్రి) లోచర్ల రాము చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు.

# రైతులు ఎలినినో ప్రభావం వర్షాభావ పరిస్థితి పై అవగాహన కలిగి ఉండాలి

**మక్కువ, (రాజధాని వార్తలు):** రైతులు పంటలలో ఎలినినో ప్రభావంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖధికారిణి చింతల భారతి అన్నారు. మండలంలోని శంబర, ఎస్. పెద్దవలస గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా ప్రస్తుతం మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయని, వరి, మొక్కజొన్న పండిస్తున్న రైతులు పంటకు నీటి ఎద్దడిని తగ్గించేందుకు కొన్ని యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. వరి నారుమడిలో బెట్ట పరిస్థితుల్లో యూరి వేయకూడదని, దీనివలన నారుమడి మాడిపోతుందని, అవకాశం ఉన్న రైతులు సాయంత్రం వేళలో ఇంజన్ల ద్వారా నీటిని తోడించి పెట్టాలని, లేనిచో 1% యూరియా ద్రావణం మరియు 1% పొటాష్ ద్రావణం అనగా లీటర్ నీటికి 10 గ్రాముల యూరియాను గానీ పొటాష్‌ను గానీ కలిపి పిచికారి చేయటం వలన నారు మొక్కలకు ఎద్దడిని తట్టుకునే శక్తి వస్తుందని వివరించారు. మొక్కజొన్నలు మల్టీ కె (13-0-45) ను లీటరు నీటికి 10 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వరుసల మధ్య గడ్డి వంటివి కప్పి ఉంచడం వల్ల నేలలో తేమ నిలబడుతుందని వివరించారు. వివిధ పంటల్లో ప్రస్తుతం అమలవుతున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల భీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనిశ్చిత వాతావరణ పరిస్థితుల్లో పంటలకు బీమా చేయడం



వలన రైతులకు అకాల వర్షాలు లేదా అనావృష్టి సమయంలో భీమా ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం శంబర గ్రామంలో రైతు గంజి. శ్రీరాములు డ్రమ్ సీడర్ ద్వారా వేసిన వరి పొలాన్ని సందర్శించారు. వరిలో నాట్లు వేసుకునే పద్ధతి కన్నా నేరుగా వరి వేసుకునే పద్ధతులలో ఎకరాకు 8000 నుంచి 10,000 వరకు పెట్టుబడి ఖర్చు తగ్గించడంతోపాటు నేరుగా విత్తే వరి దిగుబడి కూడా ఎక్కువగా ఇస్తుందని, అంతేకాకుండా సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. దమ్ము చేసి నాటే వరి కంటే నేరుగా విత్తే వరి పంటలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది కావున సకాలంలో కలుపు మందులను వాడి సమస్యను అధిగమించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు లైసెన్సులు మంజూరు చేయాలి

## - గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరకాల శీనయ్య గౌడ్

**నెల్లూరు జిల్లా, (రాజధాని వార్తలు):** గౌడ్ గీత కార్మికులకు లైసెన్సులు మంజూరు చేయడంతో పాటు కొత్త సొసైటీల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరకాల శీనయ్య గౌడ్ కోరారు. ఈ మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.శ్రీనివాసులు నాయుడు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ టి.శీనుబాబును గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరకాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అనంతరం గౌడ గీత కార్మిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఉన్న 11 ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 380 కల్లు సొసైటీలు ఉన్నాయని డిపార్ట్మెంట్ వారు గీత కార్మికులపై జరుపుతున్న వేధింపులు నిలిపి వేయాలని, ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, పెన్షన్లు, మల్టీ ట్రీ క్లైంబర్స్ అందించాలని, తాటి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ





అధ్యక్షులు అన్నం దయాకర్ గౌడ్, జిల్లా కోశాధికారి కోసూరు బాలయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కు రాధాకృష్ణ గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దద్దోలు పవన్ తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలనకు ప్రజలు సహకరించాలి


## - 23,500 మంది ఓటర్లు గుర్తింపు సరిపోలేదు : శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఓటర్ల జాబితా పరిశీలనకు ప్రజలు సహకరించాలని, 23,500 మంది ఓటర్లు గుర్తింపు సరిపో లేదని శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు. శ్రీకాళహస్తి డివిజనల్ రెవెన్యూ అధికారి కార్యాలయంలో సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మొత్తం 2,00,493 మంది ఓటర్లు ఉండగా, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని, ఇప్పటివరకు 99.6 శాతం పరిశీలన పూర్తయిందని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్ ప్రకారం మరణించినవారు, వలస వెళ్లినవారు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్న డూప్లికేట్ కేటగిరీల కింద మొత్తం 33,156 మందిని గుర్తించామన్నారు. ఇందులో మరణించినవారు 9,027 మంది, శాశ్వతంగా వలస వెళ్లినవారు 14,552 మంది, డబల్ ఎంట్రీలు ఉన్నవారు 3,166 మంది, ముఖచిత్రాలు సరిగ్గా లేనివారు 43 మంది ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, రేణిగుంట పట్టణ ప్రాంతాలు కావడంతో మైగ్రేషన్ కారణంగా ఈ రెండు ప్రాంతాల నుంచే 21 వేల మందికి పైగా ఓటర్ల మార్పులు జరిగాయన్నారు. 2002 ఓటర్ల లిస్టుతో సరిపోల్చినప్పుడు 1,90,000 మంది ఓటర్ల వివరాలు నిర్ధారణ అయ్యాయని, మిగిలిన 23,500 మంది వివరాలు అక్షర దోషాలు లేదా ముఖచిత్రాలు సరిపోలకపోవడం



వల్ల మ్యాపింగ్ కాలేదని వివరించారు. ఈ నెల 14వ తేదీ గడువు ముగిసిన తర్వాత ఈ 23,500 మందికి నోటీసులు జారీ చేస్తామని, వారు ప్రభుత్వం సూచించిన 11 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి సమర్పిస్తే క్షేత్రస్థాయి సిబ్బంది పరిశీలించి, ఆన్‌లైన్‌లో ఫోటో అప్‌లోడ్ చేసి ఓటు హక్కును నిర్ధారిస్తారని స్పష్టం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో ఉంటే, ఫామ్ నెంబర్ 8 ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో ఒకే బూత్ కిందికి మారుస్తామని తెలిపారు. మిగిలిన ఓటర్ల వివరాల పరిశీలనను 45 రోజుల్లో పూర్తి చేసి, సెప్టెంబర్ మాసంలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని, ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలం దరూ పూర్తిగా సహకరించాలని ఆర్డీవో కోరారు.

# కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న రమణ బాబు





**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామ దేవత అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మెట్ల రామ్మూర్తి సహకార సంఘం సొసైటీ చైర్మన్ మెట్ల రమణబాబు దర్శించుకున్నారు. రమణబాబు స్వగ్రామమైన కొమరగిరిపట్నంలో కొలువైన అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మూడు రోజులపాటు జరిగే మహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవాలకు సమీప గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. ఆలయ కమిటీ సభ్యులు రమణ బాబును గజమాలతో ఘనంగా సత్కరించారు. త్వరగా ఆలయం నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. మూడు రోజుల పాటు జరిగే తీర్థ మహోత్సవాలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో రమణ బాబు చర్చించారు. అమలాపురం సుబ్బాలమ్మ దేవ స్థానం చైర్మన్ పెద్దిరెడ్డి నాయుడు, అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, వెండి బంగారం యూనియన్ మాజీ అధ్యక్షులు చింతలపూడి సత్తిబాబు, మెట్ల రామ్మూర్తి సొసైటీ సీఈవో కొమ్మూరి సత్తిబాబు, అల్లవరం మండల మాజీ వైస్ ఎంపీపీ గుర్రం నరసింహమూర్తి, గుర్రం బాబ్జి, సొసైటీ మాజీ అధ్యక్షులు గునిశెట్టి రోహిణి కుమార్, గ్రామ ఉప సర్పంచ్ గుర్రం శ్రీను, గుర్రం దొరబాబు, ఆకుల రాము, సంగీతం తాతాజీ, మెట్ల బాబి, కుంపట్ల ఏడుకొండలు, నీలయ్య, ఆకుల రాము, బాబి అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# సాగునీరు లేక రైతులకు ఇబ్బందులు

## - రెండు రోజుల్లో నీటి సరఫరా కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే నానాజీ ఆదేశం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం పెద్దాపురప్పాడు, యండమూరు, విజయరాయుడుపాలెం తదితర గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల ఎకరాల ఆయకట్టు రైతులు, కౌలు రైతులు ముందస్తు వరి సాగుకు సిద్ధమై నారుమళ్లను పోసుకున్నప్పటికీ సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమ స్యను స్థానిక నాయకులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పంతం నానాజీ సాగునీటి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జూనియర్ ఇంజనీర్ రామకృష్ణతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు రెండు రోజుల్లోగా సాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సాగునీటి శాఖ అధికారులు ఆయా గ్రామాల్లోని కాలువలను పరిశీలించి, నీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభించారు. మరో రెండు నుంచి మూడు రోజుల్లో రైతులకు సాగునీరు అందేలా చర్యలు పూర్తి చేస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. సాగునీటి సమస్యపై ఎమ్మెల్యే తక్షణ స్పందనతో అధికారులు రంగంలోకి దిగడంతో రైతులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే పంతం నానాజీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ చైర్మన్ నారాయణరావు, నీటి సంఘం అధ్యక్షుడు బిరదా శ్రీనివాసరావు, గొర్రిపూడి నీటి సంఘం అధ్యక్షుడు జోకా అప్పలరాజు, సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు బోండా సూర్యనారా యణ, ఎంపీటీసీ పబ్బినీడి పద్మావతి రాంప్రసాద్, యాళ్ల శ్రీనివాస్, వాసిరెడ్డి సూర్యనారాయణ, చోడిశెట్టి నూకరాజు, చోడిశెట్టి సత్యనారాయణ, మద్దా వీర్రాజు, బిరదా సత్తిబాబు, పప్పు విఘ్నే శ్వరుడు, వాసిరెడ్డి వీరబాబు, గుర్రాల బాలాజీ, కాల చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన మల్లికార్జున్ రెడ్డి

## - పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జిల్లా ఉపాధ్యక్షులు రాధారెడ్డి



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు నియోజకవర్గంలోని గూడూరు రూరల్ మండలం తిప్పవరపాడు గ్రామపంచా యతీ పరిధిలోని తుంగపాలెం గ్రామానికి చెందిన బాధిపూడి మల్లికార్జున్ రెడ్డి తెలుగుదేశం పార్టీ (టీడీపీ)కి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు మెట్ట రాధాకృష్ణారెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పార్టీ కండువా కప్పుకుని వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికి, కలిసి పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెంచల్ రెడ్డి, అల్లం పోలయ్య, సర్వేపల్లి కోటేశ్వరరావు, తిరుమలశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి కేంద్రం వారికి ఎం.వి.రావు ఫౌండేషన్ చేయూత

**కోట, (రాజధాని వార్తలు):** కాకువారిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద మంగళవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వర రావు, శ్రీమతి ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం మరియు చిరంజీవి వెంకట జశ్విత పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు విద్యాసామాగ్రి అయిన పలకలు, బలపాలు నిర్వాహకులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వేసవి కాలంలో వచ్చి అమ్మవారు చికెన్ ఫాక్స్‌లాంటి వ్యాధులు రాకుండా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పు వరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ రవణమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, గంజాయి నష్టాలపై విద్యార్థులకు అవగాహన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాల వలన యువత తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని పెద్దాపురం ఎస్ఐ పాపారావు అన్నారు. మంగళవారం భాష్యం పాఠశాలలో ప్రిన్సి పల్ సూర్య ఆధ్వర్యంలో సోషల్ ఎవర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వలన జరిగే అనార్థాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పాపారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మీరు కన్నా కలలు సాకారం చేసుకునే దిశగా తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, సమాజానికి పేరు తెచ్చే విధంగా చదువు పై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిస కావడం వలన విలువైన భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మైనర్లు ద్విచక్ర వాహనం నడపడం ప్రమాదమని, అటువంటి వారి కుటుంబ సభ్యులపై చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ ఆడపిల్లలను గౌరవించాలని, ఈవ్‌టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే కఠిన పరిణామాలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీరిపై కూటమి ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ

## - ఆందోళన కార్యక్రమంలో తాటిపాక మధు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని వీరిపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. మంగళవారం స్థానిక సామర్లకోట మున్సిపాల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ అనుబంధ సంఘం సామర్లకోట నేత కిషోర్ నాయకత్వంలో పట్టణ సమస్యలపై పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. అంతకుముందు ఏఐటీ యూసీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ గంటసమయం పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఆందో ళనలు చలో విజయవాడ నిర్వహించిందని అయిన ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదని మండిపడ్డారు. సామర్లకోట మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వారి సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికులను, పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాల 36 వేలు మంచి మంజూరు చేయాలని, పెరుగుతున్న జనాభా కనుగుణంగా అదనపు సిబ్బందిని నియమించాలని మధు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సంఘాల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక సార్లు ఆందోళన చేసిన ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికులను పర్మినెంట్ చేయమంటే ప్రైవేటీకరణకు మొగ్గుచూపుతోందన్నారు. పాశుద్ధ్యం పనులు ప్రైవేటీకరిస్తే ఈ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైనట్లేనని ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పారిశుద్ధ్యం కార్మికులు దుర్భరమైన, దుర్వాసన, హీనమైన విధులు నిర్వహిస్తారని, అటువంటి వారికి కనీసం గ్లౌజులు, మాస్కులు, యూనిఫారం మంజూరు చేయడం లేదని, పనిముట్లు కొరత తీవ్రంగా ఉందని, డెత్, రిటైర్మెంట్ పోస్టులను భర్తీ చేయడం లేదని, పెరుగుతున్న జనాభాగా అనుగుణంగా సిబ్బందిని పెంచాలంటే టెంపరరీ పోస్టులు నియమిస్తున్నారని, టెంపరరీ పోస్టుల వల్ల కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. నైట్ శానిటేషన్ పనులకు కొత్త సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పిఠాపురం పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు మంజూరు చేయలేదని, టెంపరరీ పోస్టులు కాకుండా పర్మినెంట్ పోస్టులు నియమించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పక్క గృహాల నిర్మించాలని కాలనీలు ఏర్పాటు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు 12వ పిఆర్సి తక్షణమే విడుదల చేయాలని, సామర్లకోట ఆప్కాస్ డ్రైవర్లు చేత డ్రైవర్లు పనులు చేయిస్తున్నారని, డ్రైవర్లగా ప్రత్యేక పోస్టులు నియమించాలని, స్పెషల్ శానిటేషన్ కార్మికులను ఆప్కాస్‌లో విలీనం చేయాలని, టాయిలెట్ కార్మికులకు రూ. 15 వేల రూపాయలు జీతాలు మంజూరు చేయాలని, ఆప్కాస్ కార్మికుల పర్మినెంట్కై తదితర డిమాండ్ల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పెదిరెడ్ల సత్యనారాయణ, కె బోడకొండ, బొత్స శ్రీనివాస, ఆనందరావు మల్లి లక్ష్మి, బొత్స శీను, ధనాల సతీష్, శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, కౌలు శీను, కుమార్, నిమ్మకాయల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు సరఫరాలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్

## - కాలువలలో పూడిక తొలగించి దిగువ ప్రాంతాలకు సాగునీరు అందించాలి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సాగునీటి సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హెచ్చరించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సాగునీటి పంపిణీకి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన, ఉప కాలువల్లో నీటి ప్రవాహం, నీటి ఒత్తిడి, దిగువ ప్రాంతాలకు సాగునీటి సరఫరా పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా తగ్గడం, లోతట్టు ప్రాంతాలకు నీరు సక్రమంగా చేరకపోవడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో ఎలాంటి అవరోధాలు లేకుండా నీటి ప్రవాహం కొనసాగేందుకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, పొలాలకు అవసరమైన మేరకు సాగునీరు అందేలా కాలువల నిర్వహణను మెరుగుపరచాలని తెలిపారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. దిగువ ప్రాంత రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందేలా నీటి పంపిణీ ప్రణాళికను సమర్థవం తంగా అమలు చేయాలని రాబోయే రెండు రోజుల్లో నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో కాలువల్లో పూడిక పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో నూతనంగా నిర్మించిన వంతెనల వద్ద పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు వ్యవసాయ, నీటిపారుదల, జాతీయ రహదారుల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గోదావరి డెల్టా దిగువ ప్రాంతాలైన కె.గంగవరం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల్లో సాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఖరీఫ్ పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని రైతులు పలువురు వినతులు అందజేశారని కలెక్టర్ తెలిపారు. ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన కుర్రపు డెక్కలు, తూములు తదితర అవరోధాలను తొలగిస్తే నీటి ప్రవాహం వేగవంతమై లోతట్టు ప్రాంతాలకు సాగు నీరు సమృద్ధిగా చేరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నీటి పారుదల, వ్యవసాయ శాఖల అధికారులు, ఏఈలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎడ్జ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు జూలై 24 వరకు పొడిగింపు


**- ఇంటింటి సర్వే.. అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా ప్రచురణ - కేంద్ర ఎన్నికల సంఘం**

**సవరించిన షెడ్యూల్‌ను వెల్లడించిన జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్**




**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 (సర్) ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో బీఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమం జూలై 24 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా జూలై 24లోపు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని, అదే రోజు నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం వాటి విచారణ, పరిష్కార ప్రక్రియను సెప్టెంబర్ 28 వరకు పూర్తి చేసి, అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వివరించారు. అనకాపల్లి జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -2026 (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన సవరించిన షెడ్యూల్ ప్రకారం వేగవంతంగా పూర్తి చేయడానికి ఎన్నికల అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఓటర్లు పూర్తి సహకారం అందించి అవసరమైన వివరాలు, పత్రాలను సమర్పించాలని కోరారు. కావున, ప్రజలందరూ మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సవరించిన షెడ్యూల్‌ను గమనించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు లేదా కొత్త ఓటరు నమోదు కొరకు నిర్దేశిత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించి ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ ఆంజనేయస్వామి వారికి వేద మంత్రోచ్చారణల మధ్య విశేష అభిషేకాలు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థాన ప్రాంగణంలోని 16 కాళ్ల మండపంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయస్వామి వారికి వేద మంత్రోచ్చారణల మధ్య విశేష అభిషేకాలను మంగళవారం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి, ధూప దీప నైవేద్యములతో మహా హారతి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనం చేసుకొని స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. దేవస్థాన అర్చకులు తులసి స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# సమాచార హక్కు చట్టం అమలు - రికార్డుల లభ్యత, మినహాయింపులపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు

**- రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్.నాయుడు**





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కింద దరఖాస్తుదారులు కోరే సమాచారాన్ని పారదర్శకంగా, నిబంధనలకు లోబడి అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు స్పష్టం చేశారు. చట్టం పరిధిని, రికార్డుల లభ్యతను మరియు మినహాయింపులను పూర్తిగా అవగాహన చేసుకుని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

సోమవారం రాత్రి కశింకోట పోలీస్ స్టేషన్లో ఆర్టిఐ అమలుపై రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు నిబంధనల ప్రకారం సరిగ్గా అడిగినప్పుడు, ఆ రికార్డులు ఎక్కడ అందుబాటులో ఉన్నా సరే (ఎక్కడి నుంచి అయిన సేకరించి) చట్ట పరిధికి లోబడి వారికి లభించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్టం ప్రకారం ఏ సమాచారానికైతే మినహాయింపులు ఉన్నాయో, వాటిని స్పష్టంగా గుర్తించి నిబంధనలకు లోబడి మాత్రమే నిరాక రించాలని, చట్ట సమ్మతమైన మినహాయింపుల పరిధిని అధికా రులు నిశితంగా పరిశీలించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం యొక్క అసలు స్ఫూర్తి దెబ్బతినకుండా, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పారదర్శక సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేయాలని ఆదేశించారు.

# రోగులకు ఓటిపి ఇబ్బందులు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో మొబైల్ ఓటిపి విధానం వలన రోగులకు ఇబ్బందులు తప్పడం లేదని రోగులు వాపోతున్నారు. వైద్య సేవలకు మొబైల్ ఓటిపి, అలాగే వైద్య పరీక్షల అనంతరం మందుల కౌంటర్ వద్ద మళ్లీ ఓటిపి వస్తేనే వైద్య సేవలు, మందులు లభిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఓటిపి రాకుంటే గంటల తరబడి వైద్య సేవలకు మందులకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. దీనిపై మాజీ కౌన్సిలర్ నేతల హరిబాబు స్పందిస్తూ ఓటిపి పద్ధతి వల్ల ప్రజలు ఇబ్బంది పడటం దారుణమన్నారు. ఓటిపి పద్ధతిని రద్దు చేయాలని, ఆధార్ నెంబర్ నమోదు చేసుకుని వైద్య సేవలు మందులు అందించి ప్రభుత్వ వైద్యం ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకు రావాలని ఈ సందర్భంగా హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan